

ఎడపల్లిలో ఎమ్మెల్యే షకీల్ సభకు హాజరైన జనం

# బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే నిండా మునుగుడే
- కారు గుర్తుకు ఓటువేసి మరోసారి ఆదరించండి
- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- ఎడపల్లి మండలంలో ప్రచారం



ఎడపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

ఎడపల్లి, నవంబర్ 25: బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే నిండా మునుగుడే అని, సీఎం కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంతోపాటు మంగళ్‌పాడ్, కుర్నాపల్లి, ఠాణకాలన్, బాపూనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని పేర్కొన్నారు. ఆసరా పింఛన్లు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, రైతు పెట్టుబడి సాయం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. కేసీఆర్ సారథ్యంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు రూ.3000, రేషన్‌కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల కేసీఆర్ బీమా, గృహలక్ష్మి పథకం కింద అర్హులకు ఇండ్లు నిర్మించి అందజేస్తామని తెలిపారు. కారుగుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితాయాదవ్, ఎంపీపీ కె.శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్, సర్పంచులు ఆకుల మాధవి, దశరథ్, హన్మాండ్లు, సావిత్రీ రవీందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సునీత రవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఎంపీటీసీలు స్రవంతి పోతన్న, మనీషా రెడ్డి, బాబా, వనజా నాగరాజు, రాంరెడ్డి, పద్మ ముత్తన్న, నాయకులు ఎల్లయ్య యాదవ్, న్యావనంది సూభాష్, జనగం మోహన్‌రెడ్డి, అబ్దుల్ వాహబ్ బారి, మండల ఇన్‌చార్జి వస్సె, చికెన్ సెంటర్ హైమద్, ఫర్టిలైజర్ హైమద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపు కోసం శ్రమించాలి

రెంజల్, నవంబర్ 25: ఈనెల 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా తన గెలుపు కోసం పని చేయాలని బోధన్ సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ కోరారు. శనివారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో రెంజల్, ఎడపల్లి మండలాల ప్రధాన నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను మూడోసారి బోధన్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తే ఓటర్లు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, ప్రత్యర్థుల డిపాజిట్ గల్లంతు చేయాలని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో అభివృద్ధిలో బోధన్ నియోజకవర్గాన్ని జిల్లాలోనే ఆదర్శంగా మారుస్తానని అన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితాయాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, ఎడపల్లి ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచులు వికార్‌పాషా, ఖలీంబేగ్, రాజు, ఎంపీటీసీలు హైమద్, అసద్‌బేగ్, రెంజల్ విండో చైర్మన్ మొహినుద్దీన్, మైనార్టీ జిల్లా నాయకులు రఫిక్, ఖదీర్‌ఖాన్, జిల్లా నాయకులు రాఘవేందర్, బాబునాయక్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతీ మందిరానికి కోడె అందజేత



బోధన్ మారుతీ మందిరానికి కోడెను అందజేస్తున్న భక్తుడు

శక్కర్‌నగర్, నవంబర్ 25: బోధన్ పట్టణంలోని మారుతీ మందిరానికి మహారాష్ట్రకు చెందిన భక్తుడు కోడెలేగను దానంగా అందజేశారు. శనివారం ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా నవగ్రహ పూజ, ఆరాధనతోపాటు ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకుడు ప్రవీణ్ మహరాజ్ నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన ఓ భక్తుడు ఆలయంలో కోడెలేగను దానంగా ఆలయ అర్చకుడికి అప్పగించారు.

**నేడు కార్తిక దీపోత్సవం..**

ఆదివారం సాయంత్రం బోధన్ పట్టణంలోని మారుతీ మందిరంలో కార్తిక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు ప్రవీణ్ మహరాజ్, ఈవో శ్రీరాం రవీందర్‌గుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



ఫత్తేనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్ సతీమణి, ఫాతిమా ట్రస్టు చైర్ పర్సన్ ఆయేషా ఫాతిమా

## బీఆర్ఎస్‌కే మా మద్దతు

### మహిళా సంఘాల ప్రతినిధుల ప్రకటన

నవీపేట, నవంబర్ 25: మండలంలోని పలు గ్రామాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు, క్రైస్తవ మహిళలు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. శనివారం మండలలంలోని ఫత్తేనగర్, ధర్యాపూర్, నవీపేట, తాడ్‌గామ గ్రామాల్లో ఎమ్మెల్యే షకీల్ సతీమణి, ఫాతిమా ట్రస్టు చైర్ పర్సన్ ఆయేషా ఫాతిమా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు ఆమెతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయేషా ఫాతిమా మాట్లాడారు. బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరడంపై ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా బీడీ కార్మికులు, పింఛన్ దారులు, రైతులు, క్రైస్తవులు, యువకులు బీఆర్ఎస్ వెన్నంటే ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాంపూర్, ఫత్తేనగర్ సర్పంచులు, ఎంపీటీసీలు దొంత రుతు కల్పణా ప్రవీణ్‌కుమార్, తహేర్, గైని లావణ్య మోహన్, సతీశ్, ఎంపీటీసీ మీనా నవీన్‌రాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు, తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, హరీశ్‌రావు, అల్లం రమేశ్, లోకం నర్సయ్య, మంత్రి సాయికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కమారుడు రాహిల్ ఆమేర్

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుమారుని ప్రచారం

బోధన్, నవంబర్ 25: నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కుమారుడు రాహిల్ ఆమేర్ ఓటర్లను కోరారు. శనివారం బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్‌లో గ్రామస్తులతో కలిసి నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. బోధన్‌లో రాజకీయాల్లోకి రాకముందునుంచి తన నాన్న ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని, ఈ విషయం అందరికీ తెలుసని ఆయన గుర్తు చేశారు. మరోమారు బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరిన్ని సేవలు అందుతాయని, ప్రభుత్వపరంగా పలు సంక్షేమ పథకాలు అందుతాయనే విషయం ప్రజలు గుర్తించాలని అన్నారు. వార్డులో ప్రచార రథంపై గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. తన నాన్నతోపాటు అమ్మ ఆయేషా ఫాతిమా కూడా స్వచ్ఛందంగా ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ పేరుతో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఎహెతెషాం కుమారుడు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.